# సాహిత్య ప్రయోజనం లేనిరచన గొప్పదిగా ఉండగలదా ?

## కొడవటిగంటి కుటుంబరావు

ఈ ప్రశ్నకు సమాధానం రెండు నిర్వచనాల మీద ఆధారపడిఉన్నది: ఒకటి, సాహిత్య ప్రయోజనం ఏమిటి? రెండు, రచనలో గొప్పదనం ఏమిటి?

రచన భాషతో కూడుకున్నది. భాష అన్నది ఒక కృత్రిమ సంప్రదాయం. ఒక జాతిగాని, సమాజం గాని, సంఘంగాని తమలో తాము భావాలను పరస్పరం అందించుకునేటందుకు ఏర్పాటు చేసుకున్న పదజాలం భాష. అది ఒక సమూహంలో చలామణీ అయే నాణెం లాంటిది. ఆ సమూహం సాధించే భావవిపులత భాషను తీర్చిదిద్ది, అందులో ప్రతి బింబిస్తుంది. ఒక వస్తువుకు గాని, ప్రక్రియకుగాని, భావానికిగాని ఒక భాషలో "మాట" లేదు. అంటే ఆ భాషవాడే వారి సంస్కృతిలో ఆ వస్తువుకు. లేక ప్రక్రియకు, లేక భావానికి ఇంకా స్థానం లభించలేదన్నమాట.

భాషను గురించి ముందుగా సాగదీయటానికి ఇక్కడ అవకాశం లేదు. ప్రస్తుత విషయం రచన. రచన స్వతః ఒక భాషకు చెందిన వారందరి కోసమూ ఉద్దేశించబడాలి. కాని సమాజంలో పరిణామం జరిగి, మనుషులు వర్గాలుగా చీలి, వేరువేరు భాషలమధ్య సంపర్కం ఏర్పడి జీవన మార్గాలు శాఖోపశాఖలైనప్పుడు భాషలోకొన్ని మార్పులూ, రచనలలో ఇంకా ఎక్కువ మార్పులూ జరుగుతాయి. అపరిణత దశలో రచనలు ఏ భాషలో జరిగితే ఆ భాష మాట్లాడే వారందరి సాహిత్యమూ ఒకటిగానే వుంటుంది. కాని రానురాను జీవిత విధానాలను బట్టి సాహిత్య ప్రయోజనాలు మారిపోతాయి. వేరువేరు వృత్తులకు పనికివచ్చే సాహిత్య ప్రయోజనాలు మారిపోతాయి. వేరువేరు వృత్తులకు పనికివచ్చే సాహిత్యం తాలూకు ప్రయోజనం ఆయా వృత్తులకే పరిమితమవుతుంది.

అలాకాకుండా సమిష్టి జీవితానికి సంబంధించిన రచనలుకూడా ఒకే ప్రయోజనం గలవిగా ఉండవు. కొందరికి రచనలలో ఆనందం కావాలి, అంటే సమాజం ఎలా ఉంటే ఆదర్శప్రాయంగా ఉంటుందని వారి సంస్కారం చెబుతుందో, అలాంటి జీవితం రచనలలో కనబడాలి సాహిత్యాన్ని ఈ దృష్టితో చూసేవారికి ప్రతినిధులు పిల్లలు. వాళ్లకు ఆనందం యిచ్చే కథలలో మంచివాడు జయిస్తాడు. చెడ్డవాడు అణగారిపోతాడు. ఆదర్శపాత్రలు ధైర్యం కలిగి, ఎలాటి కష్టాలనైనా ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలి. కుట్రలు, కుహకాలూ పనికిరావు. స్వార్థం చాలా చెడ్డది. ఇలా ఉంటుంది పిల్లల అభిరుచి

సుఖంగా జీవిస్తూ, మెత్తని పరుపూ, వడ్డించిన విస్తరిలాటి జీవితం గలవాళ్లు దారిద్ర్యం గురించీ, పేదల కష్టాలను గురించీ, వాళ్లకు జరిగే అన్యాయాలను గురించీ వాస్తవ విషయాలు చదివితే బాధ పడతారు. అలాటి జీవితంనుంచి విముక్తి పొందటానికి ఆ అభాగ్యులు కత్తి పట్టిన రచనలు చదివితే ఆగ్రహం వేసుకుపోతారు.

ఇంకోరకంవాళ్లు తమకు జీవితంలో లభ్యంకాని రచనలలో వెతుక్కుని ఆనందిస్తారు కుర్రవాళ్లకు ప్రేమ కథలు! మధ్య తరగతి స్త్రీలకు ఆనందమయమైన జీవితం! డబ్బు సమస్యలూ, ఈర్ష్యాసూయలూ ఎరగని పాత్రలు, వంకపెట్టటానికి వీలులేని దాంపత్య జీవితం, తేడా ప్రణయ జీవితం! గొంతెమ్మ కోరికల సాహిత్యం అన్నమాట.

ఒక విధంగా అభ్యుదయ సాహిత్యంలోనూ, విప్లవ సాహిత్యంలోనూ గొంతెమ్మ కోరికల ఛాయలుంటాయి. తేడా ఏమంటే, మధ్య తరగతి "స్త్రీమక" తనకన్న పై వర్గాలు వాస్తవంగా అనుభవిస్తున్న జీవితం అనుకునే దాన్ని [అయినదాన్ని కాదు!] గురించి కలలు కంటూంటే అట్టడుగు జనం తమకు ఆనందాన్ని ఇచ్చే రచనల ద్వారా తమ భవిష్యత్తు గురించే కలలుకంటారు. ఆటవిక జనాల వారి నృత్యాలలాగా, విప్లవ సాహిత్యం దాన్ని ఆస్వాదించే వారిని మానసికంగా సిద్ధం చేస్తుంది. అదే "గొంతెమ్మ కోరికల" సాహిత్యాలలో ప్రధానమైన తేడా

సాహిత్యాన్ని వినియోగ వస్తువుగా పరిగణించే వారిలో రకాలున్నట్టే సాహిత్య విమర్శకులలో రకాలున్నాయి. వైద్యులలో స్పెషలిస్టులలాగావీరు తత్వశాస్త్రంలోనో, మనో విజ్ఞాన శాస్త్రంలోనో, సామాజిక ఆర్థికాది శాస్త్రాలలోనో, పారంగతులై ఉంటారు. ఏ రచనలలో మార్క్సిస్టు మూల సూత్రాలకు న్యాయం జరిగిందీ ఏ రచనలలో ఏ తాత్త్విక దృక్పథాలు పునాదిగా ఉండినదీ వీరికి చాలా ముఖ్యం. వారి దృష్టిలో ఇదే ఉత్తమ సాహిత్య ప్రయోజనంలాగా కనబడుతుంది.

ఇంత వరకూ విషయం గురించే మాట్లాడుకున్నాం కొందరికి భాషే పరమార్థం, మాటలకుండే రంగూ, రుచీ, వాసనా, వాటి మార్పులో ఇమడగల "సౌంద

[తరువాయి ప్రక్క పేజీలో]

# “తరాకం తప్పని మనిషి” కుటుంబరావుగారు

19–8–80 తేదీ మంగళవారం ఉదయం ఆంధ్రజ్యోతి దినపత్రికను పేపరు కుర్రాడు గడపలో విసిరేదాకా కుటుంబరావుగారి మరణవార్త నాకు తెలీక పోవడం ఎంత అదృష్టం! ఆముందురోజు నమ్మడానికి మనసు యిష్టపడని యీవార్తని రేడియోలో చెప్పారట. పనుల తొందరల్లో రేడియో వినకపోవడం ఎంత అదృష్టం! తీరా ఆ నమ్మరాని వార్త చాలా సడెన్‌గా చదివి నపుడు ఆ షాక్ తట్టుకోవడం కష్టమైపోతోంది.

1970 ఫిబ్రవరిలో విశాఖలో శ్రీశ్రీ షష్టిపూర్తి సభల్లో కుటుంబరావుగారిని మొదటిసారీ, ఆఖరిసారీకూడ కలసి మాట్లాడాను. ఆరెండు మూడు రోజుల పరిచయం కేవలం ఒక అభిమాన పాఠకుడిగా మాత్రమే కాదు ఎన్నో సంశయాలు తీర్చుకునేవాడిగా నాకు మిగిలిపోయింది. ఆయనకు ఇదంతా రొటీన్ అయివుంటుంది. మర్చిపోయి వుంటారు.

## పొరలు తొలగించే రచనలు

ఆయన ఆంధ్రజ్యోతి వారపత్రికలో రాసిన “బ్రాహ్మణులు” అనే వ్యాసపరంపరను, “చిన్న పుస్తక రూపంగా ప్రచురించాలనుకుంటున్నాను. [బుక్స్ అండ్ బుక్స్ ప్రచురణగా]అనుమతించండి, గ్రాసమో పణమో పారితోషికంగా పంపడానికూడా ప్రయత్నిస్తాను' అని 73 లో గావును ఆయనకి రాశాను. వెంటనే జవాబు వచ్చింది. 'బ్రాహ్మణులుమీరు ప్రచురించుకోవచ్చును. నాకేమీ డబ్బు పంపనవసరంలేదు' అని. అయితే నేను పుస్తకం అచ్చు వెయ్యలేకపోయాను.

మరోసారి అచ్చయిన నా రచనగురించి అభిప్రాయం తెలియచెయ్యమనిరాసినప్పుడుకూడాతిరుగు టపాలో ప్రోత్సాహకరమైన సమాధానం రాశారు.

వివిధ పత్రికల్లోవస్తున్న ఆయన రచనలు చదవడమే కాక – దాచి వుంచుకుని మరోసారి చదువుతూ నా అవగాహనాశక్తిని, నా మానసిక పరిధిని పెంచుకుంటూనేవున్నాను. [ముఖ్యంగా 70 తరువాతనుంచీ] “సాహిత్యంలో విప్లవోద్యమం” [సృజన ప్రచురణ] అనే చిన్న పుస్తకం నాలోనేకాదు ఎందరి మస్తిష్కాలలోనో, ఎన్నో సంశయాలు తొలగించింది. దీన్ని ప్రతి రచయితా తప్పకచదివి అధ్యయనం చెయ్యదగిన పుస్తకంగా యిప్పటికీ భావిస్తాను. ఆంధ్రజ్యోతిలోనూ, జనశ్రీ వగైరా పత్రికల్లోనూ వచ్చిన కొ. కు. వ్యాసాలు – బ్రాహ్మణులు, ఆటవికదశలో ఆహది, మూఢాచారాలు వగైరా 10 చిన్నపుస్తకాలుగా [సమత ప్రచురణ, బ్రాహ్మణవీధి, విజయవాడ–1]వచ్చి నాలోని మరికొన్ని పొరలు తొలగించాయి. ఇలావుండగా అతీంద్రియశక్తుల్ని పరిశీలించడం మానేసి మార్క్సిస్టుదృక్పథం గలవాడ మనుకోవడం ఆత్మవంచనఅని ఆయన రాసినప్పుడు మళ్లీ నన్ను మరికొన్ని అనుమానాలు చుట్టుముట్టాయి. ఉత్తరాలు రాసి వ్యక్తిగత సమాధానాలు ఆశిస్తూ ఆయన్ని వేధించడంకంటే ఆయనరాసిన, రాస్తున్న వ్యాసాల్ని జాగ్రత్తగా చదవడం మంచిదన్న ఉద్దేశంతో నాచదువు కొనసాగించాను.

## తెలుగు దేశపు సర్త్రి

1978 డిసెంబర్‌లో కుటుంబరావుగారికి – “అవగాహన” ప్రారంభిస్తున్నానని దానికి మీ రచన పంపమని రాశాను. వివిధ సాహిత్య ధోరణులు అనే పేరుతో ఆయన వ్యాసం నాకు 79 జనవరి ఒకటో తేదీన అందింది. దాన్ని నూతన సంవత్సర కానుకగా భావించాను. ఆతరువాత మళ్ళీ అవగాహన–2 కు కళలు అనే పెద్దవ్యాసం పంపించారు. ఇటీవల కొద్దినెలల క్రితం అవగాహన-3 కు “సాహిత్య ప్రయోజనంలేని రచన గొప్పగా ఉండగలదా” అని చర్చిస్తూ మరో వ్యాసం పంపించారు. [ముందు పేజీలో వున్నది]

ఇంతవివరంగా ఎందుకు రాశానంటే, ఆయన విరసం ముఖ్యుల్లో ఒకరయివుండికూడా – అభ్యుదయ, ప్రగతిశీల, విప్లవదృక్పథం అనే మాటల అర్థాలు స్పష్టంగా తెలిసి

---

[సాహిత్య ప్రయోజనంలేని రచన...]

ర్యమూ”, ధ్వనీ, చిత్రబంధ కవిత్వాల కసరత్తులో ద్వ్యర్థి, త్ర్యర్థి కావ్యాల వెనకఉన్న అపార భాషా పటిమా వీటికి ఒకప్పుడుండిన పలుకుబడి ఇంతాఅంతా కాదు. కాని ఇప్పటికీ ప్రాసలూ, యమకాలూ ఒక రకం మనస్తత్వాన్ని అంతోయింతో ఆకర్షిస్తాయి. ఉపమానాలూ సంకేతాలూ రచనలలో చూసి అవి గొప్ప రచనలకు లక్షణాలు అనుకునేవాళ్లు ఉన్నారు

ప్రయోజనాలు ఇన్ని రకాలుగా ఉండే రచనలలో గొప్పదనంకూడా రకరకాలుగా ఉండక తప్పదు. మన అభిరుచినిబట్టి రామరాజభూషణుడూ ఒకగొప్పకవే దేవులపల్లి, శ్రీశ్రీ, ఆచార్య ఆత్రేయా కూడా గొప్ప కవులే! ఒక కవి ఎందుకు గొప్పవాడు ఒక రచన ఎందుకు గొప్పదో చెప్పలేని పరిస్థితులలో మాత్రమే ప్రయోజనంలేని సాహిత్యం పుట్టుకొస్తుంది. అలాటి దాన్ని గొప్పదని ఎవరంటారు? ఎందుకు అంటారు? అలాటి సాహిత్యాన్ని ఖండించడానికిగాని, సమర్థించటానికిగాని ఎవరు కత్తులు దూస్తారు? –18 1–80

Source: A.P. Press Academy Website

**Disclaimer:** This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/